RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 10 । మే । 2026

రైతులు అకాల వర్షాలతో ఇబ్బంది పడకుండా రవాణా చర్యలు చేపట్టాలి

డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల ఉల్వనూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శన

పాల్వంచ (తెలంగాణ వాణి)

రైతులు అకాల వర్షాలతో ఇబ్బంది పడకుండా మార్కెఫెడ్ అధికారులు మొక్కజొన్న కేంద్రాల నుండి త్వరతగతిన గోడౌన్ లకు పంపేలా రవాణా చర్యలు చేపట్టాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరులో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అకాల వర్షాలతో కేంద్రాల్లోని మొక్కజొన్న కుప్పలు తడుస్తున్నాయని, దాని వలన మొక్కజొన్న గింజలు ఫంగస్ చేరి, నల్లబడు తున్నాయన్నారు. దాని వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. మార్కెఫెడ్ అధికారులు లారీల యాజమాన్యంతో మాట్లాడి మొక్కజొన్నలను సూచించిన గోడౌన్ వద్దకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల మార్కెఫెడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండంవెంకన్న గౌడ్, రైతులు పాల్గొన్నారు.

రేపు ఇల్లందులో జరిగే ఐక్య రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి పిలుపు

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

రేపు ఇల్లందులో జరగనున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలకు రైతులు, రైతు కూలీలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నరసయ్య, ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కె. రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రేపు ఇల్లందులో జరుగు భారీ బహిరంగ సభ ను వేలాది మంది రైతు, కూలీలు ప్రజలు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. జాతీయ మహాసభల సందర్భంగా ఇల్లందులో వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 12 13వ తేదీలు రెండు రోజులపాటు జరుగునున్న ఈ మహాసభల్లో 400 మంది ప్రతినిధుల 16 రాష్ట్రాల నుండి హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ సభల విజయవంతనికి కృషి చేయాలని వారు కోరారు. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలని, రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. దీని ఫలితంగా రైతులు చేసిన అప్పులు తీర్చే దారి లేక అర్ధాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని వారన్నారు. పాలకుల తప్పుడు విధానాల వల్ల రైతులు నష్టపోవడమే కాక పంటలు వ్యాపారుల చేతుల్లోకి పోయి ధరల మంటలు మండుతున్నాయన్నారు. ఫలితంగా ప్రజలు,రైతులు, కూలీలు మొత్తం ప్రజలు అన్ని విధాల ఇబ్బంది పడవలసి వస్తున్నదని, ధరల భారం అనుభ వించవలసి వస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు. ఇల్లందులో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంల్)ప్రజాపంథా మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం. ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర వెంకన్న. అమరలపూడి రాము. రైతు సంఘం జిల్లా నాయకులు బానోత్ ధర్మ. మాస్లైన్ కొత్తగూడెం మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. పిడీఎస్యు జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం. ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

100 రోజులు పనులతో కూలీలకు ఊరట

ఉపాధి హామీ కార్డు ఉంటే వంద రోజులు పనులలో అవకాశం చెరువులు, పొలాలు, డ్రైనేజీ, రహదారులు, తాత్కాలిక మరమ్మతులు

వాజేడు మే 09 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ములుగు జిల్లా వాజేడుమండల వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీలలో వందరోజుల పనులు ముమ్మరంగా సాగు తూ ఉన్నాయి. ఈ పనులు ఎక్కువగా రైతు కూలీలకు ఊరట కలిగిస్తున్నాయి. రైతులకు వేసే కాలంలో పనులు లేని సం దర్భంగా రైతులు రైతు కూలీలతో ఆ ప్రాంతాలలో పూడిక తీతలు పొలాలు పక్కన రహదారులు డ్రైనేజీలు ఇలా అనేక రకాల పనులు వంద రోజులు పథకం ద్వారా కొనసాగుతున్న పరిస్థితి.

కూలీలకు వంద రోజులు పనితో ఉపయోగకరం

ప్రతి ఒక్కరికి వందరోజుల జాబ్ కార్డు ఇస్తూ ఆయా గ్రామ పం చాయతీల ద్వారా మెట్ల పర్యవేక్షణలో ఈ యొక్క వంద రోజుల పనులు కొనసాగుతూ ఉన్నాయి. చాలామంది వంద రోజుల పనులకు వెళుతూ తమకు ఆసరాగా వంద రోజులు పనులు పనిచేస్తున్నాయని వారు పనిచేసిన పనికి తగ్గట్టుగా వారి అకౌంట్లో డబ్బులు ఉన్న జమ చేస్తున్న నేపథ్యంలో కూలీలకు మంచి ఊరటను ఆసరాగా వంద రోజుల పని ఉం టుందని పలువురు కూలీలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. ఏదేమైనా వాజేడు మండల వ్యాప్తంగా వంద రోజులు పనులు ముమ్మరంగా సాగుతూ ఉన్నాయి ఉదయాన్నే సంబంధిత అధికారులు సిబ్బంది సూచనల మేరకు కూలీలు ఆయా ప్రాంతాలకు వెళ్లి వంద రోజుల పనులు చేస్తూ ఉన్నారు. వంద రోజులు పనులు సాగే ప్రాంతాల్లో అందుకు సంబంధించిన ఏర్పాట్లు సిబ్బంది చేస్తూ ఉన్నారు.